విశాలాంధ్ర కృష్ణా జిల్లా

కలుపుతీత యంత్రం ప్రదర్శన

విశాలాంధ్ర-కూచిపూడి : వ్యవసాయ పనులు నిర్వహించడానికి కూలీల డిమాండ్ పెరగడంతో వివిధ రకాల యంత్రాలు పనిముట్ల సహాయాన్ని రైతులు తీసుకుంటున్నారు. దీనితో వరి నాటు యంత్రం, కోత, పోత యంత్రం విత్తనం వెదజల్లే మిషన్లు, రైతులు కూలీల డిమాండ్ అధిగమిస్తున్నారు. ప్రస్తుతం మార్కెట్లోకి కలుపు తీసే యంత్రం వచ్చింది. దానిని మంగళవారం కూచిపూడి లోని వివిధ ప్రాంతాలలో ప్రదర్శించడంతో రైతులు దాని పని విధానాన్ని తెలుసుకోవడంలో నిమగ్నమైనారు. కోడ్ యంత్రం ద్వారా ఆరుతడి పొలాలలో కలుపు తీయడం అత్యంత సులభంగా ఉంటుంది. డ్యూయల్ గ్రౌండ్ క్లియరెన్స్ మూలంగా పెరుగుతున్న పంట పైకి సులభంగా నడుస్తుందని, టు..వే హైడ్రాలిక్స్ ద్వారా తేలికపాటి కల్టివేటర్తో కూడా సులభంగా లోతుగా కలుపు తొలగించవచ్చునని , వరి కోత కూడా వేగంగా జరుగుతుందని, కూరగాయల పంటలో మందులు పిచికారి చేయటం మూలంగా సమయం, ఆదా అవుతాయని ఈ యంత్రం ప్రతినిధి రైతులకు సూచించారు. దీని ద్వారా గంటంపావులో ఎకరం పొలం దున్నుకునే అవకాశం ఉందని, దీనికి పెట్రోలు కేవలం మూడు లీటర్లు సరిపోతుందని వివరించారు. కోతగూడా ఎకరానికి రెండు గంటలు పడుతుందని, నాలుగు లీటర్ల పెట్రోల్ సరిపోతుంది అని వెల్లడించారు. ప్రస్తుత తరుణంలో పలు రైతులు ఈ యంత్రంపై ఆసక్తి కనపరిచారు.

కనెక్టివిటీతో... బందరు పోర్టు అభివృద్ధి

విశాలాంధ్ర-మచిలీపట్నం: బందరు పోర్టు అభివృద్ధిలో భాగంగా బందరు పోర్టు రైలు, రోడ్డు కనెక్టివిటీ కోసం అవసరమైన రోడ్ల అభివృద్ధికి అనువైన ప్రదేశాలు గుర్తించేందుకు రాష్ట్ర ఆర్ అండ్ బి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ మంగళవారం మచిలీపట్నం, పెడన ప్రాంతాల్లో పర్యటించారు. ప్రవీణ్ ప్రకాష్ వెంట జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాషా, మచిలీపట్నం ఎమ్మెల్యే పేర్ని వెంకట్రామయ్య(నాని) జాతీయ రహదారుల సంస్థ అధికారులు, ఆర్‌అండ్‌బి అధికారులు, కేంద్ర రోడ్డు రవాణా హైవేస్ మంత్రిత్వ శాఖ అధికారులు ఉన్నారు. తొలుత సుల్తానగరం రోడ్డు ఓవర్‌బ్రిడ్జి వద్ద జాతీయ రహదారి నిర్మాణ పనులు పరిశీలించారు. మచిలీపట్నం కార్పొరేషన్ లోని రహదారులు, బైపాస్‌రోడ్డు 216 జాతీయ రహదారి ప్రదేశాలు పరిశీలించారు. ఫేజ్-1లో బందరు పోర్టు అభివృద్ధికి తయారుచేసిన రోడ్డు, రైలు కనెక్టివిటీ మ్యాప్ పరిశీలించారు. ఇప్పటికే 216 జాతీయ రహదారి నగర పరిధిలో నుండి వెళుతున్నందున బందరు పోర్టు అభివృద్ధి పనులకు సంబంధించిన మెటీరియల్, యంత్ర పరికరాలు వంటి వాటి రవాణా ట్రాఫిక్‌ను నగరం బయట నుండి వెళ్ళేందుకు పెడన రోడ్డు నుండి నగర శివారులోని శారదానగర్ సమీపంలో కలిసే నూతన రహదారిని పరిశీలించారు. అనంతరం పెడన రోడ్డులో 216 జాతీయ రహదారి కలిసే చోట రహదారి నిర్మాణాన్ని పరిశీలించారు. అక్కడ నుండి బందరు పోర్టు కనెక్టివిటీకి అవకాశాలను పరిశీలించారు. పెడనలో బైపాస్‌రోడ్డు వద్ద జాతీయ రహదారిని పరిశీలించి, అక్కడ నుండి గుడివాడవైపు, బంటుమిల్లి వైపు బైపాస్ రహదారుల విస్తరణ, అభివృద్ధి అవకాశాలు పరిశీలించారు. కలెక్టర్ రంజిత్ బాషా బందరు పోర్టు అభివృద్ధి ప్రాజెక్ట్ వివరాలు ప్రవీణ్ ప్రకాష్‌కు వివరించారు. బందరు పోర్టు అభివృద్ధి ఈ ప్రాంత ప్రజల చిరకాల స్వప్నమని, వేలాది మందికి ఉపాధి అవకాశాలు లభించడం ద్వారా ఈ ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందుతుందని, ప్రస్తుతం ఉన్న రహదారులను విస్తరించటం, అభివృద్ధితో పాటు పోర్టు కనెక్టివిటీకి రహదారులు నిర్మాణం సత్వరమే చేపట్టాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే పేర్ని నాని వివరించారు. ఎపి మారిటైం బోర్డు సీఈవో షామోహన్, మచిలీపట్నం పోర్టు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండి విద్యాశంకర్ ప్రవీణ్ ప్రకాష్‌తో పర్యటించారు. పర్యటనలో జాయింట్ కలెక్టర్ డా.మహేష్‌కుమార్ రావిరాల, నేషనల్ హైవే అథారిటీ సంస్థ రీజనల్ ఆఫీసర్ ఆర్.కె.సింగ్, పిడి నారాయణ, కేంద్ర రోడ్డు రవాణా హైవేస్ మంత్రిత్వ శాఖ రీజనల్ ఆఫీసర్ శ్రావణ్‌కుమార్, పిడి సాయి శ్రీనివాస్, ఆర్ అండ్ బి అధికారులు, డిపిఆర్ ప్రాజెక్ట్ కన్సల్టెంట్ రైట్స్ సంస్థ ప్రతినిధులు, మేఘా ఇంజినీరింగ్ సంస్థ ప్రతినిధులు, ముడ విసి బి.నారాయణరెడ్డి పాల్గొన్నారు.

చట్టప్రకారం అందరిపైనా చర్యలు తీసుకుంటాం

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: చట్ట ప్రకారం ప్రతి విషయాన్ని పూర్తిస్థాయిలో విచారించి, అందరిపైనా చర్యలు తీసుకుంటామని మైలవరం డీసీపీ మేరీ ప్రశాంతి హామీ ఇచ్చారు. స్థానిక ఎస్సీవాడకు చెందిన యువకునిపై హత్యాయత్నం జరిగితే, కేసును తప్పుదోవ పట్టించారని ఆరోపిస్తూ సోమవారం విస్సన్నపేటలో ఆందోళన చేపట్టిన విషయం తెలిసిందే. ఈ విషయమై ఆమె మంగళవారం విస్సన్నపేట చేరుకుని, పునర్విచారణ ప్రారంభించారు. ఇదే సమయంలో సోమవారం మృతి చెందిన గిరిజన విద్యార్థి హత్యకు గురయ్యాడని, నిందితులను అరెస్టు చేయాలంటూ మృతుని కుటుంబసభ్యులు ఆమెను కలసి వినతి చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పై విధంగా హామీ ఇచ్చారు. డీసీపీ మేరీ ప్రశాంతి, ఏసీపీ ఎం.రమేష్, తిరువూరు సీఐ భీమరాజు తదితరులు ఉన్నారు.

గన్నవరం పంచాయతీలో రూ.1.58 కోట్ల దుర్వినియోగం

విశాలాంధ్ర-గన్నవరం : గన్నవరం పంచాయతీపై ఉన్నత అధికారులతో దర్యాప్తు చేయాలని మాజీ ఉప సర్పంచి జాస్తి శ్రీధర్ డిమెండ్ చేశారు. గన్నవరం టీడీపీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గన్నవరం పంచాయతీలో రూ.1.58 కోట్లు అవినీతి జరిగిందని తెలిపారు. తెలుగుదేశం పాలకమండలిలోని గ్రామ అభివృద్ధి జరిగిందని అన్నారు. విచారించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరిన ప్రజా సొమ్మును కాపాడవాల్సిన బాధ్యత అధికారులపై ఉందని అన్నారు. గన్నవరం టౌన్ తెలుగుదేశం పార్టీ మాజీ వార్డు సభ్యులు చిమాట శ్రీను, నగేష్, శ్రీను, దేవినేని సులోచన, జాస్తి నవీన్ తదితరులు పాల్గొన్నారు

సజావుగా ధాన్యం కొనుగోళ్లు : జేసీ

విశాలాంధ్ర-మచిలీపట్నం: జిల్లాలో ధాన్యం కొనుగోళ్ళ ప్రక్రియ సజావుగా సాగాలని, రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ డా.మహేష్‌కుమార్ రావిరాల అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో మండలాల తహశీల్దార్లు, ఇతర అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ధాన్యం సేకరణ, రీసర్వే, నాడు-నేడు, మల్టీపర్పస్ ఫెసిలిటీ సెంటర్లు, ఇళ్ళ నిర్మాణాలు, ఈక్రాప్, స్పందన అర్జీలు వంటి అంశాలపై జాయింట్ కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మహేష్‌కుమార్ రావిరాల మాట్లాడుతూ జిల్లాలో ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి ధాన్యం సేకరణ నిమిత్తం 316 రైతుభరోసా కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి కొనుగోళ్ళు ప్రారంభించడం జరిగిందన్నారు. ఆయా రైతుభరోసా కేంద్రాలకు వచ్చే ధాన్యం అంచనాల ఆధారంగా మిల్లర్ల సమన్వయంతో అవసరమైన గోనె సంచులను ఏర్పాటు చేసుకోవాలని తహశీల్దార్లకు సూచించారు. ధాన్యం రవాణాకు ఉపయోగించే వాహనాల రిజిస్ట్రేషన్లు చేయించాలన్నారు. ధాన్యం లోడింగ్ సమయంలో రైతులకు హమాలి ఛార్జీలు చెల్లిస్తామన్నారు. విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్లు ఆయా రైతుభరోసా కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్ళు ప్రారంభం అయినట్లుగా పోస్టర్ల ద్వారా రైతులకు తెలియచేయాలన్నారు. ప్రతి మండలంలో సోమవారం నుండి శనివారం వరకు డయల్ యువర్ తహశీల్దార్ కార్యక్రమం ఉదయం 9.30గంటల నుండి ఉదయం 10.30గంటల వరకు పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ధాన్యం కొనుగోలులో తలెత్తే సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని జాయింట్‌కలెక్టర్ తహశీల్దార్లకు సూచించారు. రీసర్వే ప్రక్రియను గ్రామాలవారీగా సమీక్షిస్తూ ఇచ్చిన లక్ష్యాలను నిర్దేశిత సమయంలోగా పూర్తి చేయాలని, ఒక్కొక్క రెవెన్యూ డివిజన్ పరిధిలో రోజుకు కనీసంగా 40 నుండి 50 ఎకరాల గ్రౌండ్ ట్రూతింగ్, అదే విధంగా 25 ఎకరాల గ్రౌండ్ వాలిడేషన్ పూర్తి అయ్యే విధంగా లక్ష్యాలను చేరుకోవాలన్నారు. మల్టీపర్పస్ ఫెసిలిటీ సెంటర్లు, ఇళ్ళ నిర్మాణాలు, నాడు-నేడు కార్యక్రమం క్రింద నిధులు విడుదల అయినప్పటికి 50శాతం కన్నా తక్కువ ఖర్చు చూపించిన ఇంజనీరింగ్ అధికారులను హెచ్చరించారు. ఇసుక, సిమెంటు కొరత వంటివి లేవని, టెండర్లు ఖరారు అయిన వాటికి పనులను పూర్తి చేయాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో డీఆర్వో ఎం.వెంకటేశ్వర్లు, హౌసింగ్ పిడి శ్రీధర్, సర్వే ఎడి గోపాల్‌రాజ్, డిపివో నాగేశ్వరనాయక్, డీఈవో తాహెరాసుల్తానా, డిసివో ఫణికుమార్, తహశీల్దార్లు హరనాథ్, రాధిక, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

బాలోత్సవ్‌లో బెజవాడ బాలిక ప్రతిభ

విశాలాంధ్ర-విజయవాడ : గుంటూరు జిల్లా నంబూరులోని వీవీఐటీలో నిర్వహిస్తున్న బాలోత్సవ్ లో విజయవాడ విద్యార్థిని ప్రతిభ కనబరిచింది. నగరంలోని వీపీ సిద్దార్థ పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్న పుచ్చ చిన్మయి బాలోత్సవ్ లో భాగంగా నిర్వహించిన క్విజ్ పోటీలో ప్రథమ స్థానంలో నిలిచింది. ఆమెకు ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి, వీవీఐటీ చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ బహుమతి, సర్టిఫికెట్ ప్రదానం చేసి అభినందనలు తెలిపారు.

కుష్టు వ్యాధి సర్వే

విశాలాంధ్ర-కూచిపూడి : కుష్టి వ్యాధి నిర్ధారణ, ప్రచార కార్యక్రమంలో భాగంగా మొవ్వ మండలంలో మంగళవారం నుంచి సర్వే ప్రారంభమైంది. మూడు వారాలు పాటు జరిగే సర్వేని మండలంలోని 21 గ్రామాల్లో కొనసాగిస్తున్నారు. శరీరం పై రాగిరంగుమచ్చలు ఉన్నా, స్పర్శ లేని మచ్చలున్న, వెంట్రుకలు రంగు మారిన అశ్రద్ధ చేయక సత్వరమే సమీపంలోని వైద్యశాలకు వెళ్లి వైద్య సేవలు పొందాలని పి.హెచ్.సి వైద్యాధికారి డాక్టర్ ఎం వేదరాజ్ సూచించారు. కూచిపూడిలో నిర్వహించిన సర్వేలో సచివాలయ ఏఎన్ఎం దగాని వసుంధర, ఆరోగ్య కార్యకర్త కే రామాంజనేయులు, పంచాయతీ వలంటీర్ బెదవాడ ప్రసాద్, ఆశా వర్కర్లు విజయలక్ష్మి, జశాంక, శ్యామల, పద్మ పాల్గొన్నారు.

'కీటకజనిత వ్యాధుల'పై అవగాహన

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ జెడ్పీ పాఠశాలలో విద్యార్థులకుమంగళవారం వైద్య శాఖ ఆధ్వర్యంలో కీటక జనిత వ్యాధులపై అవగాహన కల్పించారు. మలేరియా శాఖ అసిస్టెంట్ ఆఫీసర్ పి.సువర్ణ రాజు మిమిక్రీ కళ ద్వారా విద్యార్థులతో మమేకమై విద్యార్థులకు అవగాహన కల్పించి చైతన్యపరిచారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, దోమలు కుట్టకుండాదోమతెరలు వాడుకోవాలని, జ్వరం వస్తే కంగారు పడకుండా డెంగ్యూ జ్వరం అని భయపడకుండా సమీపంలోని ప్రభుత్వ వైద్యులకు వద్దకు వచ్చి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్.వి. శ్రీధర్, సచివాలయ ఏఎన్ఎం ఎం జ్యోతి, ఆరోగ్య కార్యకర్త కె రామాంజనేయులు. ఆశా వర్కర్స్ అనిత,రాణి పాల్గొన్నారు.

గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన

విశాలాంధ్ర-మచిలీపట్నం: గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా స్థానిక హౌసింగ్ బోర్డు కాలనీలోని గ్రేడ్2 గ్రంథాలయంలో మంగళవారం పుస్తక ప్రదర్శన నిర్వహించారు. అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ జి.విజయసారథి ప్రదర్శనను ప్రారంభించారు. పుస్తకాలు జ్ఞానాన్ని పెంచుతాయని, పుస్తక పఠనం చిన్నదశలోనే అలవాటు చేసుకుంటే జీవితంలో చాలా ఉపయోగపడుతుందన్నారు. పలు పాఠశాలల విద్యార్థులు ప్రదర్శనలో పుస్తకాలను ఆసక్తిగా తిలకించారు. గ్రంథాలయాధికారి డి.వి.నాగరవి స్వాగతోపన్యాసం చేశారు. కార్యక్రమంలో గ్రరంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కూచిపూడిలో...

గ్రంథాలయాల వారోత్సవాల్లో భాగంగా రెండవ రోజైన మంగళవారం పుస్తక ప్రదర్శన నిర్వహించారు. మొవ్వశాఖ గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారిణి తూములూరి కృష్ణ కుమారి ఆధ్వర్యంలో జరిగిన పుస్తక ప్రదర్శనను హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు ఎన్.వెంకట శ్రీధర్ ప్రారంభించి పుస్తక పఠనం మూలంగా లభించే విజ్ఞానం ఉన్నతులుగా ఎదగటానికి సహకరిస్తుందని సూచించారు. ప్రభుత్వ గ్రంథాలయాలలో పుస్తక పడడం ద్వారా ఎంతో మంది ఉన్నతులుగా ఎదిగారని కోరుకుంటూ వారి గురించి సవివరంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అభివృద్ధి కమిటీ అధ్యక్షులు మండవ కోటేశ్వరరావు, పాలకమండలి సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గుడివాడలో..

పుస్తకపఠనంతో సమాజజ్ఞానాభివృద్ధికి తోడ్పడుతుందని లెక్చరర్ ఎన్ రామాంజనేయులు అన్నారు. మంగళవారం షా గులాబ్‌చంద్ ప్రథమ శ్రేణి శాఖ గ్రంథాలయంలో 55వ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా పుస్తక ప్రదర్శను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారి రమాదేవి, తెలుగు భాష వికాస సమితి అధ్యక్షులు డి.ఆర్.బి ప్రసాద్, బివి రమణ, సిబ్బంది పి.రవిచంద్ర, పి.శాంతి, టి.ప్రవల్లిక, డి.ఆశజ్యోతి, పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

ఘంటశాలలో..

పుస్తకాలే మంచి నేస్తాలని మండల అధ్యక్షురాలు వేమూరి రజిని కుమారి పేర్కొన్నారు. మండల కేంద్రమైన ఘంటసాల శాఖ గ్రంథాలయంలో 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా గ్రంథాలయ అధికారి యం. శరత్ కుమార్ ఆధ్వర్యంలో పుస్తక ప్రదర్శన కార్యక్రమాన్ని ఎంపీపీ వేముల రజనీకుమారి ప్రారంభించారు. ఎంపీపీ మాట్లాడుతూ ప్రతిరోజు పుస్తకాలు చదవాలని తద్వారా మానసిక, శారీరక ఉల్లాసం లభిస్తుందన్నారు.

పెదపారుపూడిలో...

గ్రంథాలయాలు విజ్ఞాన బండారాలు అని ఎంపీపీ గోగం సురేష్ అన్నారు. పెదపారుపూడి గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా మంగళవారం గ్రంథాలయ అధికారిణి ఎంవీఎస్ లక్ష్మి అధ్యక్షతన పుస్తక ప్రదర్శన, మాదకద్రవ్యాలపై అవగాహన కల్పించారు. ఎంపీపీ మాట్లాడుతూ గ్రంథాలయాలు సమాజానికి వెలుగులు నింపే దేవాలయాలు అని అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం. భవాని మాట్లాడుతూ విద్యార్థి దశలో పుస్తక పఠనం అధికంగా చేసిన ఎడల జ్ఞానంతో పాటు సంపద కూడా పెరుగుతుందని అందువలన ప్రతి విద్యార్థి చదువుకు ప్రాధాన్యత ఇవ్వాలని హెచ్ఎం అన్నారు. ఎలమర్రు గ్రంథాలయంలో జె. విజయలక్ష్మి ఆధ్వర్యంలో అలాగే వెంట్రప్రగడ గ్రంథాలయంలో కే నాగరాజు ఆధ్వర్యంలో పుస్తక ప్రదర్శనలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

గన్నవరంలో..

గ్రంథాలయాలు దేవాలయంతో సమానం అని ఆర్థిక శాస్త్రం రిటైడ్ అధ్యాపకులు గన్నే వెంకట్రావు అన్నారు. మంగళవారం 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా ప్రథమ శ్రేణి శాఖా గ్రంథాలయం గన్నవరం నందు పుస్తక ప్రదర్శనను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ గన్నే వెంకట రావు గారు విచ్చేసి పుస్తక ప్రదర్శన ను ప్రారంభించినారు. నర్రా సీతారామారావు గ్రంథాలయాభివృద్ధి కమిటీ అధ్యక్షులు సభాధ్యక్షులుగా వ్యవహరించినారు. ముఖ్యఅతిథిగా హాజరైన గన్నే వెంకట్రావు విశ్రాంత అర్థశాస్త్ర అధ్యాపకులు మాట్లాడుతూ గ్రందాలయమంటే దేవాలయం తో సమానం అని, దేవాలయంలో ఒకరే దేవుడు ఉంటారు కానీ గ్రంథాలయంలో కొన్ని వేల పుస్తకాలు ఉంటాయి వాటి లో మనము కొన్నింటిని అయినా ఉపయోగించుకోవడం వలన ప్రతి మనిషికి మంచి భవిష్యత్తు ఉంటుంది అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్రా సీతారామారావు, చిమట రామారావు, గ్రంథాలయ సిబ్బంది బి.డి.సి చిన్నఅవుటుపల్లి, తదితరులు పాల్గొన్నారు.

వృద్ధ కళాకారుల పింఛన్లు దరఖాస్తులు

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : జిల్లాలోని రంగస్థల వృద్ధ కళాకారులకు పింఛన్లు మంజూరుకు అర్హులైన వారి నుండి ఈ నెలాఖరులోగా దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి యు.సురేంద్రనాథ్ తెలిపారు. తెల్ల రేషన్ కార్డు కలిగి, 58 ఏళ్లు నిండిన కళాకారులు ఈ పెన్షన్లుకు అర్హులని తెలిపారు. వీరికి ఏ ఇతర పింఛను రాని, కళాకారునిగా గుర్తింపు పత్రం, ఆదాయ, కుల ధ్రువీకరణ పత్రాలు, ఆధార్ కార్డు జత చేసి విజయవాడ గోపాలరెడ్డి రోడ్డులోని సీఎస్ఐ చర్చ్‌కి ఎదురుగా ఉన్న స్టేట్ గెస్ట్ హౌస్ మొదటి అంతస్తులోని సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలని తెలిపారు. కళాకారుల గుర్తింపు కార్డులకు వివిధ కళా రూపాలలోని కళాకారులు, డప్పు కళాకారులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. కళాకారులు రంగస్థల నాటకాలు, బుర్రకథలు తదితర కళారూపాల్లో వారికి ఉన్న అనుభవం, వారిచ్చిన ప్రదర్శనల ఫోటోలు ప్రశంసా పత్రాల నకళ్ళు, స్థానికత, పాస్‌పోర్టు సైజ్ ఫోటోలు అవసరమైతే కుల ధ్రువీకరణ పత్రాలను జత చేయాలని చెప్పారు. ఇతర వివరాలకు ఎ.సాయిబాబా(ఏ వి యస్) ఫోన్ నెం.73964 82651 డీఐపీఆర్ఓ కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు.

కులపరంగా దూషించిన వారిపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : 47వ డివిజన్ కార్పొరేటర్‌ను కులం పేరుతో దూషిస్తూ అనరాని మాటలు అన్న వారిపై అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకొవాలని నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ నాయకలు డిమాండ్ చేశారు. మంగళవారం గాంధీనగర్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వైసిపి రాష్ట్ర ఎస్టీ సెల్ జనరల్ సెక్రటరీ మేడ రమేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి తన పాదయాత్ర యాత్రలో ప్రజల పడుతున్న కష్టనష్టాలను తెలుసుకొని అధికారంలోకి రాగానే అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని, ఆ సంక్షేమ పథకాలు ఏ విధంగా అమలు అవుతున్నాయి దానిని మెరుగుపరిచే విధానం గురించి గడప గడపకు కార్యక్రమం చేపట్టారన్నారు.దానిలో భాగంగా 47 ఒక డివిజన్ మహిళా కార్పొరేటర్ గోదావరి గంగా గడప గడపకు పాదయాత్రలో పాల్గొని ప్రతి ఇంటిలో ప్రభుత్వ పథకాలు అమ్మబడి, వైయస్సార్ ఆసరా, రైతు భరోసా, పథకాల మంజూరు పత్రాలను లబ్ధి పొందిన రాళ్లపూడి సుజాతకు అందజేశారన్నారు. అటువంటి వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అన్నారు.నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు మానుపాటి నవీన్ మాట్లాడుతూ ప్రతి రాజకీయ పార్టీ ఎలక్షన్ ముందుగానే ఎన్నికల ప్రచారం కానీ పార్టీలు పెట్టినప్పుడు కానీ ఎస్సీ, ఎస్టీలకు పెద్దపీట వేస్తామని ప్రగల్భాలు పలుకుతారాశ్రీవ్వరు.నగరంలో ఏకైక తొలి వైసిపి మహిళ కార్పొరేటర్ గోదావరి గంగపై జరిగిన చర్య అనుమానుషమని అన్నార. ప్రభుత్వంలో పనిచేసే ఒక మహిళ కార్పొరేటర్ తన విధులు నిర్వహించడానికి ప్రభుత్వ పథకాలు సక్రమంగా అందుతున్నాయో లేదో ప్రజల వద్ద తెలుసుకోవడానికి వెళ్లినప్పుడు ఆమెను గౌరవించాల్సిన పోయి కులహంకారంతో ఆమెపై చేసిన దోషణ అన్ని ప్రజా సంఘాలు ఖండిస్తున్నామన్నారు.ఎస్టీలకు పెద్దపీట వేస్తామని అంటున్న పవన్ కళ్యాణ్ దీనికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సెక్రటరీ తిమ్మపతి నాగేశ్వరరావు యానాది సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కుడుముల రామచంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఘట్టమనేని కృష్ణకు ఘన నివాళులు

విశాలాంధ్ర-గన్నవరం : నూతన సాంకేతిక తను సినిపరిశ్రమకు పరిచయం చేసిన మహా వ్యక్తి సినీనటులు సూపర్ స్టార్ ఘట్టమనేని కృష్ణ అని జిల్లా అభిమాన సంఘం అధ్యక్షులు0 పడమటరంగారావు(పిఆర్) అన్నారు. స్థానిక బుద్ధవారం రోడ్‌లో ఆయన షాప్ దగ్గర చిత్రపటాన్ని పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో యం వి గిరి, గుర్రం నాగరాజు,గండికోట ప్రసాద్, దర్శినాల శ్రీనివాసరావు, కట్టబోయిన కొండలు, రేమల్లి రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా తరలిస్తున్న బాలలను కాపాడిన పోలీసులు

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : రైలులో అక్రమంగా తరలిస్తున్న బాలలను రైల్వే పోలీసులు, ఆర్పీఎఫ్ సిబ్బంది సంయుక్తంగా కలసి పాడటం జరిగిందని జీర్పీ సిఐ కె.శ్రీనివాసరావు తెలిపారు. వివరాలు ప్రకారం సోమవారం అర్ధరాత్రి రైలు నెం 15228 ముజఫర్‌పూర్ జంక్షన్ నుండి బెంగళూర్ వెళ్ళుతున్న రైలులో బిహార్ రాష్టానికి చెందిన 10 మంది బాలలు వెళ్ళుతున్నారని తమకు సమాచారం రావటంతో రైల్వే ఎస్పీ విశాల్ గున్ని ఆదేశాలు మేరకు రైల్వే డిఎస్పి నాగరాజరెడ్డి పర్యవేక్షనలో ఆర్పీఎఫ్ సిబ్బందితో కలసి రైలు విజయవాడకు రాగానే పట్టుకొవటం జరిగిందన్నారు.బాలలతో పాటు మరోవ్యక్తి కుడా ఉండటంతో అదుపులోకి తీసుకుని విచారణ చేయగా ఆ వ్యక్తి అదే ప్రాంతానికి చెందిన అమిత్‌గిరి అని తల్లిదండ్రులకు తెలియకుండా బాలలను కూలీ పనులు చేయటానికి కర్నాటకకు తీసుకువెళ్ళుతునట్లు తెలిసిందన్నారు. అనంతరం సిడబ్ల్యూసీ ద్వారా తల్లిదండ్రులకు సమాచారం అందించి వారు వచ్చిన తరువాత పిల్లలను అప్పగిస్తామన్నారు. అలాగే బాలలను తీసుకువెళ్ళుతున్న వ్యక్తిపై క్రిమినల్ కేసు నమోదు చేస్తామని తెలిపారు.

పుస్తక ప్రదర్శన

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు: జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా మంగళవారం స్థానిక శాఖగ్రంథాలయంలో పుస్తక ప్రదర్శనను నిర్వహించారు. అనంతరం మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలుగు దుష్ఫలితాలపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ఎస్. ఇ. ఆర్. ఎమ్. హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు సి.హెచ్.రమణ నిర్వహించగా గ్రంథాలయ అధికారిణి టి. వాణి పర్య వేక్షించారు. మండలంలోని అంగలూరు శాఖ గ్రంథాలయంలో కూడా డైట్ కళాశాల ప్రిన్సిపాల్ కతారు లక్ష్మీ నారాయణ పుస్తక ప్రదర్శనను ప్రారంభించారు. అనంతరం విద్యార్థులకు దేశభక్తి గీతాలు, వక్తృత్వ పోటీలను నిర్వహించారు. ఉపాధ్యాయులు, గ్రామ ప్రముఖులు పాల్గొన్న ఈ కార్యక్రమాలను గ్రంథాలయ అధికారిణి పి. వి.వి. పద్మజ పర్యవేక్షించారు.

ఉత్తమ సమాజం కోసమే 'మానవత'

విశాలాంధ్ర-పమిడిముక్కల: ప్రస్తుత సమాజంలో సేవాభావం ఏర్పడాలంటే తెలంపు వుండాలని అదే మానవతాని మానవత రాష్ట్ర కన్వీనర్, జిల్లా అధ్యక్షుడు మారుబోయిన కోటేశ్వరరావు అన్నారు.మంగళవారం వీరంకిలాకు జీసస్ ఉన్నత పాఠశాల ఆవరణలో మానవతా స్వచ్ఛంద సంస్థ పమిడిముక్కల శాఖ ప్రారంభించారు. ఈ సందర్భంగా అధ్యక్షులురాలుగా గద్దే తారాలీల, కార్యదర్శి -మేకా రామారావు, కోశాధికారి -పి.దుర్గా దినేష్, ఉపాధ్యక్షులు-కె.శివ ఆంజనేయులు, జాయింట్ సెక్రటరీ పి.కుమార్. ఇ.సి.మెంబర్ల గా జి.వీరబాబు, చాట్రగడ్డ వెంకటేశ్వరరావు, కొణతం శివ రామ కృష్ణ పరుచూరి శ్రీనివాస్ రావు వంపుగడవల ఫ్రాన్సిస్ లు ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో గుత్తా రమేష్ నారగాని కొండలు రావు పి.యం.ఎస్.ప్రసాద్,రాధేశ్యామ్, తిరుమలశెట్టి వాసు , గుడివాడ, పామర్రు, కూచిపూడి ఉయ్యూరు హనుమాన్ జంక్షన్ మానవతా శాఖల సభ్యులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా బాలల దినోత్సవం

విశాలాంధ్ర-విజయవాడ : సత్యనారాయణపురంలోని కేంద్రీయ విద్యాలయంలో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. చిన్నారులు దేశనాయకులు, స్వాతంత్ర్య సమరయోధులు, వైద్యులు, ఉపాధ్యాయులు, వెటర్నరీ డాక్టర్లు, వేషధారణలో మురిపించారు. ఈ కార్యక్రమంలో విద్యాలయం ఇన్‌చార్జ్ ప్రిన్సిపల్ ఎం.వీ.రావు, ఉపాధ్యాయులు నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : నగరంలోని సర్కిల్-3 ఏరియాలో నగరపాలక సంస్థ నిబంధనలు అతిక్రమించిన వారిపై అధికారులు నమోదు చేసిన కేసుల్లో నేరం రుజువు కావటంతో మేజిస్ట్రేట్ యు.రామమోహన్‌రావు ఆసనాథ రుసుం విధిస్తూ తీర్పు వెల్లడించారు. జోనల్ కమిషనర్-3 కార్యాలయంలో సర్కిల్-3కు సంబంధించిన జోనల్ కమిషనర్ డాక్టర్ ఏ.రవిచంద్, హెల్త్ ఆఫీసర్లు డాక్టర్లు శ్రీదేవి, డాక్టర్ ఇక్బాల్ హుస్సేన్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు పెట్టిన మొత్తం 40 కేసులపై న్యాయమూర్తి మంగళవారం విచారించారు. ట్రేడ్ లైసెన్సు లేకుండా వ్యాపారంతో పశువులు, ఆవులు రోడ్లపైన కట్టి ప్రజలకు ఇబ్బంది కలిగించడం, ట్రాఫిక్‌కు ఆటంకం కలిగిస్తున్న వారిపై రోడ్లపైన, కాలువల్లో చెత్తవేసి ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నట్లు కేసులు విచారణలో తేలిందన్నారు. న్యాయమూర్తి వారిపై మొత్తం రూ.16,190 అపరాధ రుసుం విధించారు. మరోసారి రోడ్లుపై చెత్త వేసినా, లైసెన్స్ లేకుండా వ్యాపారం నిర్వహించినా చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నియంత్రణపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాలను అమలుచేయాల్సిన భాధ్యత మనందరిపై ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్-3 డాక్టర్ ఏ.రవిచంద్, హెల్త్ ఆఫీసర్లు, శానిటరీ సూపర్‌వైజర్లు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, అధికారులు పాల్గొన్నారు.

టిట్కో ఇల్లు బిల్డర్ చంద్రబాబు అయితే.. జగన్ పెయింటర్‌గా వ్యవహరించారు : దింట్యాల

విశాలాంధ్ర-గుడివాడ : టిట్కో ఇళ్లు నిర్మించిన ఘనత మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు బిల్డర్ పనిచేసి ప్రజలకు ఉపయోగపడేలా వ్యవహరిస్తే నేటి సీఎం అదే ఇళ్ళకు రంగులు పూసి పెయింటర్ అవతరం ఎత్తి అంతా నేను చేశాను చెప్పాడం హాస్యస్పదంగా ఉందని టీడిపి పట్టణాధ్యక్షుడు దింట్యాల రాంబాబు అన్నారు. మంగళవారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో దింట్యాల మాట్లాడుతూ వైకాపా నేతలు టిట్కో గృహలను వైసీపినే నిర్మించిదని మాట్లాడానికి సిగ్గుకుండ లేకండ మాట్లాడం దారుణమన్నారు. గుడివాడలో 9వేల మందికి టిట్కో గృహలను పూర్తిచేసి ఏల్టామెంట్ లెటర్‌లు ఇచ్చిన వాటిని ఇప్పుడు రంగులు వైకాపా రంగులు పూసి ప్రజలను మోసం చేయాలని చూస్తునరన్నారు. కొడాలి నాని నేను అధికారంలో ఉంటే గుడివాడను అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తానని, మంత్రి పధవిని సాధించి ఏమి చేశారో చేప్పాలన్నారు. ఈ సమావేశంలో మాజీ కౌన్సిలర్లు పొట్లూరి వెంకటకృష్ణారావు, వసంతవాడ దుర్గారావు, అడుసుమిల్లి శ్రీనువాసరావు, శొంఠి రామకృష్ణ, టిడిపి నాయకులు షేక్ జానీ షరీఫ్, యార్లగడ్డ సుధరాణి, కంచర్ల సుధకార్, దేవేంద్రుడు, ఏడుకొండలు, రాధకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

యువ ఓటర్ల నమోదుపై దృష్టి పెట్టండి

తప్పులు లేని తుది ఓటర్ల జాబితా సిద్ధం చేయండి : జిల్లా రోల్ అబ్జర్వర్ శేషగిరిబాబు

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : ముసాయిదా ఓటర్ల జాబితాలో క్లయిమ్‌లు, అభ్యంతరాలు పరిష్కరించి తప్పులు లేని తుది ఓటర్ల జాబితా సిద్ధం చేయాలని జిల్లా రోల్ అబ్జర్వర్ ఎంవీ. శేషగిరిబాబు అన్నారు. స్థానిక కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో మంగళవారం జిల్లాకులోని నియోజకవర్గాల ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్లు, అసిస్టెంట్ ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్లు, రాజకీయ పార్టీల ప్రతినిధులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 19, 20వ తేదీ, డిసెంబర్ 3, 4 శని, ఆదివారాల్లో ప్రత్యేక ఓటర్ల సంక్షిప్త సవరణ కార్యక్రమంపై అధికారులు దృష్టి సారించాలన్నారు. ఆయా తేదీల్లో బూత్ లెవల్ అధికారులు వారికి కేటాయించిన పోలింగ్ బూత్‌లలో ఓటర్ల జాబితాలతో ప్రధాన కేంద్రంలోనే అందుబాటులో ఉండి కొత్త ఓటర్ల నమోదు, మార్పులు, చేర్పులు నిర్వహించాలన్నారు. ఫామ్-6, 7, 8 అర్జీలపై బూత్‌లెవల్ అధికారులు వివరాలను రిజిష్టర్లలో నమోదు చేయాలన్నారు. ఓటర్ డేటాకు ఆధార్ అనుసంధానం ప్రక్రియ నిర్దేశించిన గడువులోగా పూర్తి కావాలన్నారు. ఆధార్ వివరాలు అందించడం తప్పనిసరికాదని అయితే ఆధార్ కాకుండా ఇతర ఫోటో గుర్తింపు వివరాలను అందచేయవచ్చనే సమాచారాన్ని తెలపాలన్నారు. నియోజకవర్గ స్థాయిలోని ఇఆర్‌వోలు, ఏఇఆర్‌వోలు, జెండర్ రేషియో, ఇపీ రేషియోలు సరిగా ఉండేలా చూడాలన్నారు. ఆయా కళాశాల ప్రిన్సిపాల్స్‌తో సమావేశం నిర్వహించి 18 ఏళ్లు నిండిన యువ ఓటర్లు నమోదు అయ్యేలా చూడాలన్నారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.డిల్లీరావు మాట్లాడుతూ జిల్లాలో 16 లక్షల 47 వేల 571 ఓటర్లు నమోదై జెండర్ రేషియో 1030, ఇపి రేషియో 702గా నమోదు సంతృప్తి కరంగానే ఉందన్నారు. ఇపి రేషియో రూరల్ నియోజకవర్గాల్లో ఆశించిన స్థాయిలోనే ఉండగా అవుతున్న విజయవాడ తూర్పు, పశ్చిమ, సెంట్రల్ నియోజకవర్గాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామన్నారు. ముసాయిదా ఓటర్ల జాబితాను అన్ని పోలింగ్ కేంద్రాల్లో ప్రదర్శించి డిసెంబర్ 8వ తేది వరకు అభ్యంతరాలు స్వీకరిస్తూ ఈనెల 19, 20, డిసెంబర్ 3, 4 తేదిల్లో స్పెషల్ క్యాంపైన్‌పై విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నామన్నారు. నేటి వరకు నమోదైన 5,784 పెండింగ్ క్లయిమ్‌లు, అభ్యంతరాలను పరిష్కరించి వచ్చే జనవరి 5వ తేదీన తుది ఓటర్ల జాబితా ప్రచురణకు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు.

ఈ సమావేశంలో టీడీపీ ప్రతినిధి చెన్నుపాటి ఉషారాణి మాట్లాడుతూ ఓటర్ల నమోదు అన్‌లైన్ విధానం, చిరునామ మార్పు స్థానంలో కొత్తగా ప్రవేశ పెట్టిన ఫారం-8 ద్వారా ఒక నియోజకవర్గం నుండి మరొక నియోజకవర్గానికి మార్చుకునే వెసులుబాటుపై అవగాహన కల్పించాలని, ఎన్ఆర్ఐ ఓటర్ల తొలగింపు అపోహలను నివృత్తి చేయాలని, ప్రత్యేక ఓటర్ల సంక్షిప్త సవరణ కార్యక్రమాన్ని సచివాలయ స్థాయిలో కూడా ఏర్పాటు చేయాలని తెలిపారు. వైసీపీ ప్రతినిధి వై.ఆంజనేయరెడ్డి మాట్లాడుతూ సచివాలయాల ద్వారా ఓటర్ల నమోదు చేయాలన్నారు. నగరంలోని కొండ ప్రాంతాల్లో అధికంగా నివసిస్తున్న వలస కూలీలు ఓటు నమోదు బీఎల్‌వోల ద్వారా చేయించాలని సూచించారు. ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ ప్రతినిధి బొర్రా కిరణ్ మాట్లాడుతూ ఓటర్ల నమోదు ప్రభుత్వం ద్వారా నియమించే బూత్ లెవల్ అధికారుల ద్వారా చేపట్టాలని తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుడ్కర్, డీఆర్‌వో కె.మోహన్‌కుమార్, సబ్ కలెక్టర్ అతిథి సింగ్, తిరువూరు ఆర్‌డీవో వైవీ.ప్రసన్నలక్ష్మి, నందిగామ ఆర్‌డీవో ఎ.రవీంద్రరావు, నియోజకవర్గ ఇఆర్‌వోలు, ఎఇఆర్‌వోలు, బీజేపీ ప్రతినిధి బి.శ్రీధర్, సిపిఎం ప్రతినిధి ఎస్.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ఈజీ ఆఫ్ లివింగ్ ఇండెక్స్-2022లో పాల్గొనాలి

వీఎంసీ అదనపు కమిషనర్ కేవీ.సత్యవతి

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : నగర ప్రజలకు కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈజీ ఆఫ్ లివింగ్ ఇండెక్స్-2022లో పాల్గొనాలని అదనపు కమిషనర్ కేవీ.సత్యవతి తెలిపారు. పటమట 4వ డివిజన్ ఆర్.ఆర్.గార్డెన్స్, వివేకానంద కాలనీ, తంగెళ్లమూడివారి వీధిలోని యలమంచిలి కుటుంబరావు పార్కులో వాకర్స్‌తో మంగళవారం మాట్లాడారు. ఈ సందర్భంగా కాలనీలోని సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఈజీ ఆఫ్ లివింగ్ ఇండెక్స్-2022 బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యాక్రమంలో జోనల్ కమిషనర్ డాక్టర్ ఏ.రవిచంద్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ శ్రీదేవి, కాలనీ అధ్యక్షులు తంగెళ్లమూడి వీరరాఘవయ్య, యువజన చైత్యవేదిక అధ్యక్షులు బెజవాడ నజీర్, కాలనీ పెద్దలు, వాకర్స్, శానిటరీ ఇనస్పెక్టర్లు, ఉద్యానవన విభాగం అధికారులు పాల్గొన్నారు.

బాలికపై లైంగిక దాడి కేసులో 20 ఏళ్ల జైలు

విశాలాంధ్ర-విజయవాడ లీగల్ : బాలికపై లైంగిక దాడికి పాల్పడిన కేసులో నిందితుడికి 20 ఏళ్ళ జైలు శిక్ష, రూ. 5 వేలు జరిమానా విధిస్తూ విజయవాడ పోక్సో కోర్టు న్యాయమూర్తి డా॥ ఎస్.రజని మంగళవారం తీర్పు ఇచ్చారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం 2016 డిసెంబర్ 2 న సాయంత్రం 7 గం॥ సమయంలో కృష్ణా జిల్లా, గన్నవరం మండలం, తెంపల్లి గ్రామానికి చెందిన బాలిక (7) పై అదే ప్రాంతానికి చెందిన నిందితుడు షేక్ నాజర్ వలీ (55) మాయమాటలు చెప్పి లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఈ ఘటనపై బాలిక తల్లి గన్నవరం పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు నిందితుడిపై పోక్సో కేసు నమోదు చేసి అరెస్టు చేసి న్యాయస్థానం ముందు హాజరు పరిచారు. ఈ కేసులో స్పెషల్ పి.పి జి.వి.నారాయణ రెడ్డి 13 మంది సాక్షులను విచారించగా నిందితుడిపై నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి పైవిధంగా తీర్పునిచ్చారు.

విశాలాంధ్ర ఎన్టీఆర్ జిల్లా

కృష్ణ మృతి చిత్రసీమకు తీరనిలోటు

విశాలాంధ్ర-విజయవాడ : తెలుగు సినీ వినీలాకాశంలో ధృవతారగా వెలుగొందిన సూపర్ స్టార్, డైనమిక్ అండ్ డేర్ బుల్లెట్, నటశేఖర కృష్ణ మృతి సినీపరిశ్రమకు తీరని లోటని వాంబేకాలనీ అభివృద్ధి కమిటీ కన్వీనర్ కే. రామరాజు అన్నారు. కృష్ణ మృతి పట్ల తన ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించారు. రామరాజు ఆధ్వర్యంలో వాంబేకాలనీలో సూపర్‌స్టార్ కృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రైల్వే ప్రసాద్, మహేష్ ఫ్యాన్స్ మోషే, ఆనందు, శామ్యూల్, రవి. దాని అభిమానులు పాల్గొన్నారు.

కృష్ణ మృతికి ప్రజానాట్య మండలి సంతాపం

తెలుగు రాష్ట్ర ప్రజల అభిమాన హీరో సూపర్ స్టార్ ఘట్టమనేని కృష్ణ మృతికి ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్య మండలి విజయవాడ శాఖ మంగళవారం ఒక ప్రకటనలో సంతాపం ప్రకటించింది. కృష్ణ మరణం చాలా చాలా బాధాకరం వారు సినీ రంగా ప్రవేశానికి ముందు ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలిలో అనేక నాటకాల్లో నటించి మెప్పు పొంది తర్వాత సినీ రంగానికి పయనమయ్యారని పేర్కొన్నారు. నేడు సినీ రంగంలో జేమ్స్ బాండ్‌గా సాహసవంతుడిగా అనేక చిత్రాలు నిర్మించిన, నటించినటువంటి కృష్ణ మొదటి అడుగు ప్రజానాట్యమండలి కావటం చాలా ఆనందకరమని తెలిపారు. కృష్ణ మృతికి ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి విజయవాడ నగర శాఖ తీవ్ర సంతాపాన్ని ప్రకటిస్తూ అలాగే వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. సంతాపం ప్రకటించిన వారిలో నగర గౌరవాధ్యక్షులు కేవీ భాస్కరరావు ప్రజానాట్యమండలి నగర ఇన్‌చార్జ్, కళాకారులు లంక దుర్గారావు ప్రజానాట్యమండలి నగర అధ్యక్షులు ఎస్ కే నజీర్ నగర కార్యదర్శి దోనేపూడి సూరిబాబు, కాళ్ళ చిన్నప్ప, ఎస్ కే. భాష, ఎస్.రంగారావు ఉన్నారు.

డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన

విశాలాంధ్ర-జగ్గయ్యపేట: పట్టణంలోని 30, 31వ వార్డు పరిధిలో డ్రైనేజీ నిర్మాణ పనులకు మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఈ ప్రదేశాల్లో డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని కౌన్సిలర్స్ తెలియడంతో డ్రైనేజీ నిర్మాణ పనులు చేపట్టామని అలాగే జగ్గయ్యపేట పట్టణ వ్యాప్తంగా డ్రైనేజీ వ్యవస్థపై ప్రత్యేక దృష్టి సారించామని ఎమ్మెల్యే సామినేని ఉదయభాను సూచనలతో పట్టనాభివృద్ధి దిశగా కృషి చేస్తున్నామని, ముందు ముందు జగ్గయ్యపేటను స్వచ్ఛ జగ్గయ్యపేటగా తీర్చిదిద్దుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, కౌన్సిలర్ పందుల రోశయ్య, వెంకట్రావు, వట్టెం మనోహర్, కో ఆప్షన్ సభ్యుడు షేక్ ఖాదర్ బాబు, వైసీపీ నాయకులు పటాన్ ఫిరోజ్ ఖాన్, కాశీ కిషోర్, గింజుపల్లి కృష్ణ, మున్సిపల్ డి ఈ కోటేశ్వరావు , తదితరులు పాల్గొన్నారు.

నిర్లక్ష్య దోరణిలో విద్యుత్‌శాఖ

విశాలాంధ్ర-వత్సవాయి: వత్సవాయిలోని స్థానిక ఎంపీడీవో ఎస్‌వి ప్రసాద్ ఆధ్వర్యంలో కార్యాలయంలో ఎంపీపీ చెంబేటి వెంకటేశ్వర్లు అధ్యక్షతన సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఎంపీపీ విద్యుత్ శాఖ పురోగతిని తెలిపేందుకు మైకు ఇవ్వగా విద్యుత్‌శాఖ ఏఈ వెంకటేశ్వర రావుపై విమర్శలను గుప్పించారు. రెండుసార్లు జరిగిన సర్వసభ్య సమావేశంలో విద్యుత్‌శాఖ పూర్తిస్థాయిలో నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తుందని విద్యుత్ స్తంభాలు విరిగిపోయేలా ఉన్నాయని, ప్రమాదాలు జరిగిన ఘటనలు ఉన్నా పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. జీతం కోసం పని చేస్తారు కానీ ప్రజల కోసం పని చేయరా అని సభ సమావేశంలో ఏఈని నిలదీశారు. ఇటువంటి ఏఈని మండలంలో చూడలేదని ప్రజా సమస్యలను పరిగణలోనికి తీసుకొని వాటిని పరిష్కరించే దిశగా పనిచేయాలి కానీ టైం పాస్ ఉద్యోగాలు చేస్తే అత్యవసర శాఖ అయినా విద్యుత్ శాఖ ఏఈ నిర్లక్ష్యంతో ప్రజలకు శాపంగా మారిందని ఏఈతన వైఖరిని మార్చుకోవాలని ఎంపీపీ హితవు పలికారు. వచ్చే సమావేశానికి సమస్యలు పరిష్కరించకపోతే విద్యుత్‌శాఖ అధికారిపై ఉన్నతాధికారులకు రాతపూర్వకంగా ఫిర్యాదు చేస్తానని ఎంపీడీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా నియమితులైన ముత్తినేని విజయశేఖర్, డైరెక్టర్‌గా ఎంపిక కాబడిన పండగ శ్రీనివాసరావు, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలుగా ఎంపికైన గంగిపోకు శిరీష రమేష్‌లకు శాలువాలతో ప్రజా ప్రతినిధులు ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని సర్పంచులు ఎంపీటీసీలు సొసైటీ అధ్యక్షులు, అధికారులు పాల్గొన్నారు.

గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: విస్సన్నపేట గ్రంథాలయంలో వారోత్సవాల సందర్భంగా మంగళవారం పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు. దీనిని పంచాయతీ విస్తరణాధికారి బీఎస్ఎస్.శ్రీనివాసరావు ప్రారంభించి, పుస్తక పఠనంతో కలిగే ప్రయోజనాలను వివరించారు. కార్యక్రమంలో గ్రంథాలయాధికారి పి.భాను పాల్గొన్నారు.

తిరువూరులో...

స్థానిక గ్రేడ్-1 శాఖ గ్రంథాలలో మంగళవారం జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా పుస్తక ప్రదర్శన నిర్వహించారు. ఎంఈవో సోమశేఖర్ నాయక్ మంగళవారం ఈ ప్రదర్శనను ప్రారంభించి, విద్యార్థులకు గ్రంథాలయాల ఆవశ్యకతను వివరించారు. పలు పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులు ఈ పుస్తక ప్రదర్శనను తిలకించారు. గ్రంథాలయ అధికారిణి పద్మావతి ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రాచీన సాంప్రదాయాలు- విలువలు, ప్రస్తుత సాంప్రదాయాలు- విలువలు అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. జడ్పీ బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని నాగకుమారి పలువురు ఉపాధ్యాయులు పర్యవేక్షించారు.

పుస్తక ప్రదర్శనలు

విశాలాంధ్ర-గంపలగూడెం : 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా గంపలగూడెం గ్రంథాలయంలో ఎంపీడీవో ఎర్రమల పిచ్చిరెడ్డి, పెనుగొలను గ్రంథాలయంలో పెనుగొలను హైస్కూల్ హెచ్‌ఎం డి చంద్రంలు మంగళవారం పుస్తక ప్రదర్శనశాలలను ప్రారంభించారు. విద్యార్థులకే కాక వయోభేదం లేకుండా అందరికీ ఉపయోగపడే , విజ్ఞానానికి ఉపయోగపడే పుస్తకాలు, గ్రంథాలు ఉంటాయని, వాటిని ఉచితంగా చదువుకోవచ్చునని వారన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, పలువురు ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి

విశాలాంధ్ర-వీరులపాడు: కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఐక్య ఉద్యమానికి సిద్ధం కండి అని సిఐటీయు ఎన్ టి ఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ సి హెచ్ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. కార్మికులకు కనీస వేతనాలు, చట్టపరమైన హక్కులు సాధన కోసం ఐక్య ఉద్యమానికి సన్నద్ధం కావాలని సిఐటీయు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ సి హెచ్ శ్రీనివాస్ కోరారు. జుజ్జూరులోని జల్లి ఏసోబు కమ్యూనిటీ హాల్ నందు మంగళవారం ఎం.లక్ష్మీ అధ్యక్షతన నిర్వహించిన సీఐటీయూ 5వ మండల మహాసభలో శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులపై యుద్ధం చేస్తున్నాయని, కార్మికులను కట్టు బానిసలుగా మార్చేందుకు మోడీ లేబర్ కోడ్స్ తెచ్చారని అన్నారు. లేబర్ కోడ్స్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

మొబైల్ షాప్ లో చోరీ

విశాలాంధ్ర-వత్సవాయి : వత్సవాయిలోని బాలాజీ మొబైల్ రిపేర్ షాప్‌లో షాప్ నిర్వహిస్తున్న సాయికుమార్ సోమవారం రాత్రి షాప్ క్లోజ్ చేసుచేసుకొని ఇంటికెళ్ళి తిరిగి ఉదయం వచ్చి చూడగా గుర్తు తెలియని వ్యక్తులు రిపేరుకి ఇచ్చిన రెండు ఫోన్లు, లాప్‌టాప్ చోరీ చేసినట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్ఐ అభిమన్యు ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి కేసునమోదు దర్యాప్తు చేస్తున్నారు.

నేడు వీఎంసీలో వలంటీర్ల అభ్యర్థుల ఎంపికకు ఇంటర్వ్యూలు

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : నగర పాలక సంస్థ పరిధిలో 9వ దశ 242 వార్డు వలంటీర్ల అభ్యర్థుల ఎంపికకు ఈ నెల 16న ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 05.00 గంటల వరకు ఇంటర్వ్యూలు నిర్వహించటం జరుగుతుందని వీఎంసీ కమిషనరు స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మంగళవారం తెలిపారు. వన్‌టౌన్‌లోని గాంధీజీ మునిసిపల్ హై స్కూల్, సత్యనారాయణపురంలోని ఏకేటీపీఎం హై స్కూల్, పటమటలోని జీడీఇటీ హై స్కూల్‌లో ఆయా వార్డులకు సంభందించిన అభ్యర్థులు తమకు కేటాంచిన కేంద్రంలో మౌఖికపరీక్షకు అన్ని సర్టిఫికేట్లతో హాజరు కావాలని తెలిపారు. ఇతర వివరాలకు స్పెషల్ ఆఫీసర్(వార్డ్ సెక్రటరియట్స్) లేదా నగరపాలక సంస్థ వార్డు సెక్రటేరియట్ స్పెషల్ సెల్ ఫోన్ నెంబర్ 8185933187లో సంప్రదించాలని తెలిపారు.

ఫిబ్రవరి 9 నుంచి మేరీమాత ఉత్సవాలు

విశాలాంధ్ర-విజయవాడ : వచ్చే ఏదాది ఫిబ్రవరి 9, 10, 11 తేదిలలో గుణదల మేరీమాత ఉత్సవాలు నిర్వహించనున్నట్లు పుణ్యక్షేత్రం రెక్టార్ ఫాదర్ యేలేటి విలియమ్ జయరాజు తెలిపారు. గుణదల మేరీమాత ఆలయ సమావేశ మందిరంలో మంగళవారం మేరీమాత మహోత్సవాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ దక్షిణ భారతదేశంలో అతిపెద్ద కతోలిక పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతుందన్నారు. గత ఏడాది కరోనాతో ఉత్సవాలను నిర్వహించలేదని గుర్తుచేశారు. ఈ సంవత్సరం కథోలిక పీఠం బిషప్ తెలగతోటి జోసఫ్ రాజారావు ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఉత్సవాలు నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. ఈ ఏడాది సుమారు 10 లక్షల మంది యాత్రికులు గుణదల తిరునాళ్లకు వచ్చే అవకాశం ఉందన్నారు. యాత్రికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని పోలీసు, రెవెన్యూ, ఆర్టీసీ, విద్యుత్, వైద్యం, రైల్వే, నరగపాలక సంస్థ తదితర ప్రభుత్వశాఖల సమన్వయంతో ఉత్సవాలు నిర్వహించటానికి కృషి చేశ్తారన్నారు. కథోలిక పీఠం వికార్ జనరల్ ఫాదర్ ఎం.గాబ్రియేలు మాట్లాడుతూ యాత్రికులకు సౌకర్యాలకు ఉత్సవాల కమిటీ సభ్యులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో బిషప్ జనరల్ సెక్రటరీ ఆనంద్, మాల చిన్నప్ప, దామాల విజయకుమార్, జాన్‌రాజు, గుజ్జల మైఖేల్, ఎస్ఎస్‌సీ డైరెక్టర్ తోట సునీల్ రాజు, కమిటీ సభ్యులు తోట మోజెస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతిపక్షాలు అసత్య ప్రచారాలు మానుకోవాలి: రక్షణ నిధి

విశాలాంధ్ర-తిరువూరు: పేదలకు సంతోషాలు సమకూర్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుంటే ప్రతిపక్షాలు అవాస్తవాలను ప్రచారం చేస్తున్నాయని ఎమ్మెల్యే రక్షణ నిధి విమర్శించారు. స్థానిక పీటీ కొత్తూరులో జగనన్న కాలనీలను మంగళవారం ఎమ్మెల్యే రక్షణ నిధి సందర్శించి, ఇళ్ళ నిర్మాణాలను పరిశీలించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ లబ్ధిదారులకు అన్ని సదుపాయాలు కల్పించి, ఇళ్ళ నిర్మించుకునేందుకు ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్నారు. విద్యుత్, రహదారులు, మంచినీటి సదుపాయం కల్పించినందున లబ్ధిదారులు ఇళ్ళ నిర్మాణానికి ముందుకు వస్తున్నారని, ప్రతిపక్షాలు మాత్రం సదుపాయాలు లేవని ఆరోపిస్తున్నారని తెలిపారు. ఏఎంసీ చైర్మన్న శీలం నాగ నర్సిరెడ్డి, నగర పంచాయతీ చైర్ పర్సన్ గత్తం కస్తూరిబాయి, వైస్ చైర్మన్లు వెలుగోటి విజయలక్ష్మి, గుమ్మ కోటేశ్వరి, వార్డు కౌన్సిలర్లు తంగరాల వెంకటరెడ్డి, పరసా శ్రీనివాసరావు, మోదుగు ప్రసాదు, వైసీపీ పట్టణ అధ్యక్షుడు చలమాల సత్యనారాయణ, కో ఆప్షన్ సభ్యుడు ఏరువ ప్రకాశ్ రెడ్డి, హౌసింగ్ డి ఈ రహీముద్దీన్, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

చెత్త సంపద కేంద్రానికి ప్రత్యేక టీమ్

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : చెత్త నుండి సంపద తయారీ కేంద్రానికి ప్రత్యేక టీమ్ కేటాయిస్తామని జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు అన్నారు. స్థానిక చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని సందర్శించిన ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు, జగ్గయ్యపేట ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ విప్ సామినేని ఉదయబాను, సర్పంచ్ వేల్పుల పద్మకుమారి ఎన్నికైన తర్వాత పెనుగంచిప్రోలులోని చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని ఆధునీకరించారు. నాడో పిట్టు నిర్మించారు. రోజు తడి చెత్త పొడి చెత్త సెగ్రిగేషన్ చేస్తున్నారు. మడులుగా తయారుచేసి కూరగాయలు, ఆకుకూరలు పండిస్తున్నారు. చెత్త తయారీ కేంద్రం చుట్టూ ఫెన్సింగ్ వేసి మంగళవారం ఢిల్లీరావు, సామినేని ఉదయబాను మొక్కల నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. చెత్త తయారీ కేంద్రంపై చేస్తున్న కృషికి సర్పంచ్ పద్మకుమారి, కార్యదర్శిని ఎమ్మెల్యే, కలెక్టర్ అభినందించారు. దీనికోసం అవసరమైన సలహాలు సూచనలకు కలెక్టర్ ఒక టీం ని పంపిస్తా అని చెప్పారు. దీని అభివృద్ధికి అవసరమైన నిధులను అందజేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రవీంద్రబాబు, తహసీల్దార్ కే లక్ష్మీకళ్యాణి, ఎంపీడీవో ప్రసాద్, వైసీపీ నాయకులు వేల్పుల రవికుమార్, ఎంపీపీ మార్కపూడి గాంధీ, మాజీ ఎంపీపీ గూడపాటి శ్రీనివాసరావు, తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం చైర్మన్ ఇంజం కేశవరావు, కార్యదర్శి జి శ్యామ్‌కుమార్, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు కాకాని పద్మ, గ్రేడ్ 5 కార్యదర్శులు డి ఆశాలత, రామకృష్ణ, ఏపీవో తిరుపతిరావు, ఏపీఎం రాజారావు, వైఎస్ఆర్ క్రాంతి పథం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వ్యాసరచన పోటీలకు స్పందన

విశాలాంధ్ర-విజయవాడ : కృష్ణా జిల్లా గ్రంథాలయ సంస్థ పటమటలంక గ్రేడ్-3 శాఖ గ్రంథాలయం నందు రెండోవ రోజు మంగళవారం 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలులో భాగంగా వివిధ అంశాలపై వ్యాసరచన పోటీలు నిర్వహించటం జరిగింది. ఈ పోటీలను లైబ్రేరియన్ కళ్ళే పల్లి మధుసుధన రాజు నిర్వహించారు . సిబ్బంది అనురాధ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నగర పాలక సంస్థ పాఠశాల విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సచివాలయం తనిఖీ

విశాలాంధ్ర-గంపలగూడెం : తిరువూరు డివిజనల్ అభివృద్ధి అధికారి మణికుమార్ మంగళవారం గంపలగూడెం సచివాలయాన్ని సందర్శించారు. సచివాలయ సేవలు, సంక్షేమ పథకాల యొక్క అమలు తీరును సచివాలయ సిబ్బంది, వలంటీర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వై పిచ్చిరెడ్డి, సర్పంచ్ కోట పుల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

అర్హులకు ప్రభుత్వ పథకాలు

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: మండలంలోని నరసాపురం గ్రామంలో మంగళవారం తిరువూరు శాసనసభ్యుడు కె.రక్షణనిధి గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ కార్యక్రమాలతో కూడిన కరపత్రాలను ఇంటింటికీ పంచుతూ, పథకాలను వివరించారు. ప్రతి కుటుంబానికి పథకాలకు సంబంధించిన ఫలాలు అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు ఆయన వివరించారు.

రూ.34 లక్షతో పాఠశాలలో అభివృద్ధి పనులు

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : లింగగూడెంలో నాడు-నేడు ఫేజ్ 2లో భాగంగా సుమారు రూ.29 లక్షలతో మండల ప్రాథమిక పాఠశాలలో రెండు అదనపు తరగతి గదుల నిర్మాణం, రూ.5 లక్షలతో అంగన్వాడీ కేంద్రం ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వ విప్, జగ్గయ్యపేట ఎమ్మెల్యే సామినేని ఉదయభాను మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యారంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టిన సీఎం జగన్ ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు సమూలంగా మార్చేందుకు మన బడి నాడు-నేడు కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నారన్నారు. అదేవిధంగా అంగన్వాడి కేంద్రం ఐదు లక్షల రూపాయలతో ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు,రాష్ట్రంలో దాదాపు 24 వేల అంగన్‌వాడీ భవనాల్లో చేపట్టాల్సిన పనులు, సదుపాయాలపై అంచనాలు రూపొందిస్తున్నారని అలాగే అంగన్‌వాడీల్లో గర్భవతులకు, తల్లులకు, పిల్లలకు ఇచ్చే ఆహారం నాణ్యంగా ఉండాలని సూచించారు.

వార్షిక హాలీడే సర్వీస్ క్యాంప్‌ను ప్రకటించిన జాగ్వర్ లాండ్ రోవర్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): జాగ్వర్ ల్యాండ్ రోవర్ 2022 నవంబర్ 14 నుంచి 19 వరకు ప్రత్యేకించి తన కస్టమర్ల కోసం భారతదేశంలోని అన్ని అధీకృత రిటైలర్స్ వద్ద తన వార్షిక హాలీడే సర్వీస్ క్యాంప్ ను ప్రక టిం చింది. ఈ క్యాంప్ లో కస్టమర్లు సమగ్ర వాహన తనిఖీ,బ్రాండెడ్ వస్తువులు, యాక్సెసరీస్, వాల్యూ - యాడెడ్ సేవలపై ఎక్స్‌క్లూజివ్ ఆఫర్ల నుంచి ప్రయోజనాలు పొందవచ్చు. వాహనాలు అన్నీ కూడా బాగా శిక్షణ పొందిన జాగ్వర్ అండ్ ల్యాండ్ రోవర్ టెక్నీషియన్లు ఈ వాహనాలను పరిశీలిస్తారు. ఈ క్యాంప్ 32 పాయింట్ ఎలక్ట్రానిక్ వెహికిల్ హెల్త్ చెకప్, బ్రేక్, వైపర్ చెకప్, టైర్ ఫ్లూయి డ్ లెవల్ చెక్ లతో పాటుగా సమగ్ర బ్యాటరీ హెల్త్ చెక్ ను అందిస్తుంది. ఈ సందర్భంగా జాగ్వర్ ల్యాండ్ రోవర్ ఇండియా ప్రెసిడెంట్, మేనేజింగ్ డైరెక్టర్ రోహిత్ సూరి మాట్లాడుతూ బాగా శిక్షణ పొందిన జాగ్వర్ అండ్ ల్యాండ్ రోవర్ టెక్నీషియన్లు ఈ వాహనాలను పరిశీలిస్తారని ,ఈ సేవలను పొందేందుకు గాను కస్టమర్లు తమకు సమీపంలో రిటైలలో నవంబర్ 14 నుంచి 19 వరకు ఉదయం 9.30 సాయంత్రం 4.30 వరకు ఉంటుందన్నారు.

విద్యతోనే బాలల హక్కుల పరిరక్షణ

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : బాలల హక్కుల పరిరక్షణ విద్యతోనే సాధ్యమని ఆ దిశగా రాష్ట్ర ప్రభుత్వం విద్యకు ప్రత్యేక ప్రాధాన్యత నిచ్చి మౌలిక వసతులు కల్పిస్తున్నట్లు ఏపీ సీఆర్ ప్రెస్ అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు తెలిపారు. అంతర్జాతీయ బాలల హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహిస్తున్న వారోత్సవాల్లో భాగంగా మంగళవారం స్వర్ణ ప్యాలెస్ సమావేశ మందిరంలో అలయన్స్ ఫర్ చైల్డ్ రైట్స్ కన్వీనర్ రమేష్ రెడ్డి అధ్యక్షతన జరిగిన రాష్ట్రస్థాయి చైల్డ్ పార్లమెంట్ సమావేశం నిర్వహించారు.ముఖ్య అతిధిగా విచ్చేసిన కొమ్మినేని మాట్లాడుతూ స్వతంత్రం సిద్ధించి 75 సంవత్సరాలు దాటిన బాలల హక్కుల రక్షణ ప్రాథమిక హక్కుగా చెప్పినప్పటికీ ఆచరణ సాధ్యం కాలేదన్నారు.బాలల హక్కుల పరిరక్షణ వారి పురోభివృద్ధి రక్షణ విషయాలలో ప్రస్తుత ప్రభుత్వం చేపట్టిన పటిష్టమైన చర్యలు అభినందనీయమన్నారు.ఎక్కడైనా బాలల హక్కులకు భంగం వాటిల్లినట్లు తెలిస్తే ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలన్నారు.బాలల హక్కుల పరిరక్షణ పురోభివృద్ధి విద్యతోనే సాధ్యమన్నారు. ఏపీ స్టేట్ చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ మిషన్ చైర్ పర్సన్ డాక్టర్ కేసలి అప్పారావు మాట్లాడుతూ బాలల హక్కులకు ఎక్కడ భంగము వాటిల్లిన తమ దృష్టికి తేవాలన్నారు.బాలల హక్కుల రక్షణ విషయంలో చట్టాలు పటిష్టంగా పనిచేస్తున్నాయన్నారు. ఆర్థిక సామాజిక స్థితిగతులు బాలల హక్కులను హరిస్తున్నాయన్నారు. ప్రస్తుత ప్రభుత్వం బాలల హక్కుల పరిరక్షణకు ప్రత్యేక శ్రద్ధ పెట్టి కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. యూనిసెఫ్ దక్షిణ భారత ప్రతినిధి ప్రసూమ్ సేన్ మాట్లాడుతూ ప్రపంచ బాలల హక్కుల వడంబడిక ప్రకారం బాలల హక్కుల రక్షణకు ప్రథమ ప్రాధాన్యతనిస్తూ యూనిసెఫ్ విశేష కృషి చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో విజయవాడ ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు నిమ్మ రాజు చలపతిరావు,ప్రెస్ అకాడమీ సెక్రటరీ మామిడిపల్లి బాలగంగాధర్ తిలక్, ఎస్ ఐ ఈ ఎం ఏ టీ డైరెక్టర్ మస్తానయ్యాసి దబ్ల్యూసి కృష్ణా జిల్లా చైర్ పర్సన్ సువార్త, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఉమాదేవి, స్టేట్ కో-ఆర్డినేటర్ కె.బాలచందర్ మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

homefirst We'll take you home

హోం ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్

CIN : U65990MH2010PTC240703, Website: homefirstindia.com, Phone No : 180030008425, Email ID : loanfirst@homefirstindia.com

సెక్షన్ 13(2) కింద డిమాండ్ నోటీసు

ఈ దిగువ ప్రస్తావించిన రుణగ్రహీతైన మీరు కింద ప్రస్తావించిన ఆస్తిని తనఖాపెట్టి రుణం పొందియున్నారు. మరియు ఈ దిగువ ప్రస్తావించిన రుణ ఒప్పందానికి రుణగ్రహీత/సహరుణగ్రహీత, హామీదారుగా వున్నారు. రుణాన్ని తిరిగి చెల్లించటంలో మీరు విఫలమైన పర్యావసానంగా సెక్యూరిటైజేషన్ అండ్ రికనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ ఇంటరెస్ట్ చట్టం, 2002 (సంక్షిప్తంగా సర్ఫేసీ చట్టం) నిబంధనల క్రింద ది.03/11/2022న మీ రుణ ఖాతాను నిరర్థక ఆస్తిగా వర్గీకరించటమైనది. మీరు సమర్పించిన చిరునామాకు సర్ఫేసీ చట్టంలోని సెక్షన్-13(13)తో చదువుకునే విధంగా సెక్షన్-13(2) క్రింద హోం ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్ అయిన మేము 10/11/2022న డిమాండు నోటీసులు జారీ చేయడమైనది. మీరు మంజూరు చేసిన వివిధ రుణాలను తిరిగి చెల్లించటంలో మీరు విఫలమైనారన్నది ఆ నోటీసుల్లోని అంశాలు. అందుచేత, సర్ఫేసీ చట్టం సెక్షన్-13(2) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు 2002, నిబంధన-3(1) ప్రొవిజన్ రూపంలో మీకు నోటీసు అందజేయటానికి ప్రస్తుత ప్రకటన జారీ చేయడమైనది.

వ. నం.	ఎకౌంట్, రుణగ్రహీత(లు) & హామీదారు(లు) పేరు మరియు చిరునామా	స్వాధీనంలోకి తీసుకోబోవు హామీగా పెట్టిన ఆస్తి వివరాలు	డిమాండ్ నోటీసు తేదీ నాటికి బాకీ మొత్తం + భవిష్యత్తు వడ్డీ మరియు ఇతర ఖర్చులు (రూ.లలో)
1.	రాచర్ల జ్యోతిష్, రాము రాచర్ల, లక్ష్మి రాచర్ల	ఫ్లాట్ నం.405, పెద్దెర్ల హోమ్స్, దగ్గరి డోర్ నం.4-90, ఆర్ఎస్ నం: 561, ఎల్‌పి నం:63/82, ప్లాట్ నం:9-25(ఐటెమ్ 1), ప్లాట్ నం.24 (ఐటెమ్ 2), గొల్లపూడి గ్రామ పంచాయతీ, విజయవాడ (రూరల్), ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్ట్రార్, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-521225	రూ.2,105,526/-

వడ్డీ మరియు వ్యయాలతో సహా పైన పేర్కొన్న మొత్తాన్ని ఈ నోటీసు ప్రచురించిన తేదీ నుండి అరవై రోజులలోగా హోం ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌కు చెల్లించవలసిందిగా ఇందు మూలంగా విజ్ఞప్తి చేయడమైనది. అలా చేయటంలో విఫలమైన యెడల రుణ గ్రహీతలు, తనఖాదారులు మరియు హామీదారుల హామీపెట్టిన ఆస్తుల స్వాధీనంతో సహా మీ అందరిపైన లేదా ఏ ఒక్కరిపైనైనా లేదా ఎక్కువ మందిపైనైనా పైన పేర్కొన్న చట్టం నిబంధనల క్రింద హోం ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్ అవసరమైన చర్య తీసుకుంటుంది. పైన పేర్కొన్న చట్టం క్రింద హోం ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్‌కు వున్న అధికారం- (1) లీజు ద్వారా బదిలీ చేసే హక్కులు, హామీ పెట్టిన ఆస్తులు విడిపించుటకు విక్రయానికి అప్పగించుటతో సహా రుణగ్రహీతలు/ హామీదారుల హామీగా పెట్టిన ఆస్తుల స్వాధీనం చేసుకునే హక్కు (2) లీజు ద్వారా బదిలీ, అప్పగించడం లేదా విక్రయించటం మరియు హామీపెట్టిన ఆస్తుల హక్కు రాబట్టుకోవడం మరియు హోం ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్ చే హామీపెట్టిన ఆస్తుల బదిలీకి అన్ని హక్కులు కలిగివున్నది. మరియు హామీ పెట్టిన ఆస్తులకు సంబంధించి మీరు బదలాయించినట్లుగానే బదలాయించే హక్కు కూడా కలిగివున్నది. హోం ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్ ముందస్తు ఆమోదం లేకుండా హోం ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్‌కు పైన ప్రస్తావించబడిన హామీపెట్టిన ఆస్తులు మరియు తనఖాపెట్టిన ఆస్తులలో దేనినైనా విక్రయం, లీజు లేదా మరోవిధంగా (మీ వ్యాపార సాధారణ క్రమం కానటువంటి) బదలాయించటం నుండి పైన పేర్కొన్న చట్టం సెక్షన్-13(13) నిబంధనల రూపంలో ఇందుమూలముగా నిషేధించడమైనది.

ప్రదేశము : విజయవాడ
తేదీ : 16-11-2022

సం/- అధీకృత అధికారి,
హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్

గోరా జీవితం ఎందరికో ఆదర్శం

జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : విలువలు దిగజారుతున్న నేటి తరుణంలో ఆదర్శంతమైన గోరా జీవితం స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు తెలిపారు. స్థానిక నాస్తిక కేంద్రంలో గోరా 120వ జయంతి కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ గోరా బోధనలు, ఆమె ప్రతిపాదించిన వాస్తవికత, సంఘదృష్టి, వ్యక్తిత్వం ఎంతో విలువైన సిద్ధాంతాలన్నారు. నైతిక విలువలు దిగజారితే సమాజంలో అసమానతలు పెరుగుతాయన్నారు. వ్యక్తిలో రీజనింగ్ కొరవడితే వ్యక్తి ఔన్నత్యం పతనం అవుతుందని, ప్రతి వ్యక్తిలోనూ శాస్త్రీయ విజ్ఞానం, శాస్త్రీయ దృక్పదం పెంపొందాలన్నారు. లేకుంటే మూఢ నమ్మకాలు ప్రబలుతాయని, సామాజిక న్యాయం, సమానత పెంపొందించే విషయంలో గోరా చేసిన కృషి అమోఘమన్నారు. గోరా వీవితాచరణ మహాత్మ గాం ధీని సైతం అకట్టుకుందని, వారి మధ్య ఎంతో సాన్నిహిత్యాన్ని పెంపొందించిందని కొనియాడారు. యువతలో శాస్త్రీయ దృక్పథం పెరగాలని, సామాజిక విప్లవలతో కూడిన స్పృహ పెంపొందాలని అందుకు గోరాను ఆదర్శంగా తీసుకోవాలని పేర్కొన్నారు. తొలత గోరా విగ్రహానికి పూలమాలు వేసి శ్రద్ధాంజలి ఘటించి అనంతరం గోరా కుటీరంలో గోరా స్వీయకథనం లీవ్స్ ఫ్రమ్ గోరాస్ లైఫ్ పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ స్పీకర్ మండలి బుద్ధప్రసాద్, డాక్టర్ సమరం, డాక్టర్ మారు, నియంత, రుశ్మి పాల్గొన్నారు.

సాగునీరు వదిలేవరకు పోరాటం

విశాలాంధ్ర-బంటుమిల్లి : సాగునీటి కోసం రైతులు రిలే దీక్షలు ఆరవ రోజుకు చేరాయి. రైతు సంఘ జెండాను మంగళవారం రైతు సంఘం బంటుమిల్లి సీనియర్ నాయకుడు సుజ్ఞానం జనార్ధన్‌రావు ముల్లపర్రు యువరైతు ముంగినేని కుమార్‌స్వామి రైతు సంఘ జెండాలు ఎగరవేశారు. రెండు చోట్ల కృష్ణా జిల్లా రైతు సంఘం కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరావు ఈ రైతు సంఘం జెండా గురించి క్లుప్తంగా వివరించారు. బంటుమిల్లి మండలం కృత్తివెన్ను మండలం రైతులు రిలే నిరాహార దీక్షలో కూర్చున్నారు. రైతులకు మద్దతుగా నీలిపూడి, పెందురు, ముల్లపర్రు, అత్తమూరు బంటుమిల్లి నుంచి రైతులు తరలివచ్చారు. రైతులుకు మద్దతు తెలిపారు. ఇది రైతు ప్రభుత్వం అని చెప్పుకుంటున్న వైఎస్ఆర్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తుందని, పెడన నియోజవర్గం మొత్తం వ్యవసాయ మీద ఆధారపడి ఉందని, వ్యవసాయానికి నీళ్ళ లేవని ప్రకటించి రైతులను మోసం చేస్తున్నారని వెంటనే దాళ్వాకు నీరు ఇవ్వాలని కోరారు. ,దాళ్వాకు నీరు ఇచ్చేవరకు ఈ పోరాటం ఆగదని రైతులు హెచ్చరించరు. ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా రైతు సంఘం కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరావు, బంటుమిల్లి మండల అధ్యక్ష, కార్యదర్శి మల్లీశెట్టి శివరాం ప్రసాద్, వంగల రాజు, సమ్మిట నాంచర్య, పిన్నింటి జోష్, పత్తికొండ బుద్దన శ్రీనివాసరావు, గుండా బత్తుల బ్రహ్మయ్య, పుప్పాల సూర్యనారాయణ, పాదిలి వెంకటేశ్వరరావు, సుజ్ఞానం జనార్దన్ రావు, వెంట్రుపాటి నాగబాబు, పాశం సూర్యచంద్రరావు, వీరంకి కోటేశ్వరావు, గౌరిశెట్టి వెంకట నారాయణ, దూతల మురళి తదితర రైతులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం కృష్ణా జిల్లా అధ్యక్షునిగా శీలం ప్రకాశరావు

విశాలాంధ్ర-కూచిపూడి : ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం కృష్ణా జిల్లా అధ్యక్షునిగా శీలం ప్రకాశ రావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ విషయాన్ని ఇప్పటిదాకా జిల్లా అధ్యక్షునిగా కొనసాగిన యద్దనపూడి మధు మంగళవారం తెలిపారు. కార్యదర్శిగా మురాల రాజేష్, ఉపాధ్యక్షులుగా యద్దనపూడి మధు, ఆర్ రఘు, ఎం ఆంజనేయులు, ఏ తిరపతి రావు, కె.మేరెమ్మలు, సంయుక్త కార్యదర్శులుగా ఏ వెంకటేశ్వరరావు, అబ్దుల్ భారి, బి. ఆదిశేషు,ఎం చంద్రశేఖర రావులు ఎంపికైనారు. మరొక పదకొండుమందితో కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పలు తీర్మానాలను చేసినట్టు వారు వివరించారు.

హరిహర పుత్రుని నామస్మరణతో మారుమోగిన శివాలయం

విశాలాంధ్ర-కంచికచర్ల : కంచికచర్ల మండలం పరిటాల గ్రామంలో శ్రీ అయ్యప్ప భక్త బృందం ఆధ్వర్యంలో మంగళవారం శివాలయంలో విశేష పూజలు నిర్వహించారు. ఉదయం గణపతి హెూమం, అనంతరం కేరళ నంబూద్రి పాప్ప స్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప గణపతి కుమారస్వామి విగ్రహాలకు పంచామృతాభిషేకాలు నిర్వహించడం జరిగింది. అయ్యప్ప భక్తులతోపాటు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అయ్యప్ప భక్తి గీతాలాపనతో అయ్యప్ప నామస్మరణతో శివాలయ ప్రాంతం మారు మ్రోగింది. గుంటూరు జిల్లా చిన్నగంజాం గ్రామానికి చెందిన శ్రీ బాల కోటేశ్వర అయ్యప్ప భక్త బృందం ఆధ్వర్యంలో లక్ష్మారెడ్డి అయ్యప్ప భక్తి పాటలతో స్వాములు పరవశించి ఆటపాటలకు నాట్యం చేశారు. గ్రామంలోని ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించి భక్తిపారవశంతో మురిసిపోయారు. ఈ కార్యక్రమంలో కేరళ నంబూద్రి పప్పా స్వామి తో పాటు ఏకాంబరేశ్వర శర్మ మరియు పరిటాల అయ్యప్పస్వామి భక్త బృందం సభ్యులు పాల్గొన్నారు.

షూటింగ్‌బాల్ జిల్లా జట్లు ఎంపిక

విశాలాంధ్ర-విజయవాడ స్పోర్ట్స్ : బాపులపాడు మండలం వీరవల్లి ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం కృష్ణా జిల్లా షూటింగ్ బాల్ సీనియర్ మహిళల, పురుషుల జిల్లా జట్ల ఎంపికలు నిర్వహించినట్లు జిల్లా షూటింగ్ బాల్ సంఘం అధ్యక్షులు అట్లూరి రాజశేఖర్ తెలిపారు. ఎంపికైనా క్రీడాకారులు ఈనెల 18,19,వ తేదీలలో ఎన్టీఆర్ జిల్లాలోని నున్న వికాస్ ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాలలో జరగబోయే 5వ రాష్ట్ర స్థాయి షూటింగ్ బాల్ పోటీలలో పాల్గొంటారని తెలిపారు. జిల్లా జట్ల ఎంపికలకు జిల్లా నలుమూలల నుండి సుమారు 90 మంది హాజరయ్యారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి నిర్మలా మాట్లాడుతూ క్రీడాలను ప్రతి ఒక్కరు జీవితం లో భాగస్వామ్యం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా షూటింగ్ బాల్ కార్యదర్శి విజయకుమార్, ఫిసికల్ డైరెక్టర్ ఆర్. అశోక్ కుమార్, బి.భాగ్యరాజు, టీ.స్వామి తదితరులు పాల్గొన్నారు.

తెలుగు సినిమారంగంలో..

కృష్ణ పాత్ర మరువలేనిది

విశాలాంధ్ర-మచిలీపట్నం: తెలుగు సినిమారంగంలో హీరో కృష్ణ పాత్ర మరువలేనిదని మాజీ ఎంపి కొనకళ్ళ నారాయణరావు నివాళు ర్పించారు. మంగళవారం నారాయణరావు ఒక ప్రకటన చేస్తూ హీరో కృష్ణ మరణం అందరి హృదయాలను కలసి వేసిందన్నారు. సినీ పరిశ్రమలో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న కృష్ణ డైరెక్టర్‌గా, నిర్మాతగా, ఎడిటర్‌గా విభిన్నమైన చిత్రాలతో సినీ పరిశ్రమలో కొత్త ఒరవడి సృష్టించారన్నారు. సినీ పరిశ్రమలో మొట్టమొదటి కలర్ సినిమా, మొట్టమొదటి కౌబాయ్ సినిమా, మొట్టమొదటి సినిమా స్కోప్ సినిమా తీసి తెలుగు సినీ పరిశ్రమ స్థాయిని పెంచారని కొనియాడారు. కృష్ణ కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు

ఒకే సంవత్సరంలో అత్యధిక సినిమాలు చేసిన కృష్ణ

తెలుగు సినిమా రంగంలో ఏ ఒక్కరికి సాధ్యం కాని విధంగా ఒకే సంవత్సరంలో 18 సినిమాలు చేసిన వ్యక్తి సూపర్‌స్టార్ కృష్ణ అని మాజీమంత్రి కొల్లు రవీంద్ర కొనియాడారు. కోనేరుసెంటర్‌లో కృష్ణ అభిమానులు, కొల్లు రవీంద్ర సంతాపసభ నిర్వహించి కృష్ణ చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా కొల్లు రవీంద్ర మాట్లాడుతూ నేటి హీరోలు సంవత్సరానికి ఒక సినిమా చేస్తుంటే ఒకే సంవత్సరంలలో 18 సినిమాలు ఎలా చేశారో అర్థం కాలేదన్నారు. తన స్వేదాన్ని చిందించి సినీ కార్మికుల కడుపులు నింపిన శ్రమజీవి కృష్ణ అని కొనియాడారు. తెలుగు సినిమారంగం అభివృద్ధికి కృష్ణ ఎంతో కృషి చేశారన్నారు. కృష్ణ కుటుంబసభ్యులకు సానుభూతిని తెలియచేశారు.

సినీరంగంలో రాలిన ధృవతార కృష్ణ

సమాజ అవసరాలు ప్రతిబింబించేలా పలు పాత్రల్లో నటించిన కృష్ణ తెలుగు ప్రజల హృదయాల్లో చిరస్మరణీయుడని జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి లంకిశెట్టి బాలాజీ మంగళవారం నివాళు లర్పించారు. సంచలనం, సాహస చిత్రాలకు కృష్ణ మారు పేరుగా నిలిచారన్నారు. దేవుడు చేసిన మనుషులు సినిమాతో మచిలీపట్నంతో అనుబంధం గల నటశేఖరుడు కృష్ణ మరణం సినీరంగానికి తీరనిలోటన్నారు. 1977 ఉప్పెన అనంతరం ప్రజల కష్టాలు తీర్చేందుకు సేవలు అందించారన్నారు. కృష్ణ కుటుంబసభ్యులకు సానుభూతిని తెలిపారు.

సినీ హీరో కృష్ణకు నివాళ్ళులు

విశాలాంధ్ర-గుడివాడ : సూపర్ స్టార్ కృష్ణ అకాలమరణం వల్ల కృష్ణ, మహేష్ బాబు అభిమానుల్లో విషాదం నెలకొంది. మంగళవారం కృష్ణ మృతికి సంతాపంగా నెహ్రూచౌక్ సెంటర్లో ఆయన చిత్రపటానికి అసోసియేషన్ అధ్యక్షుడు శివాజీ ఆధ్వర్యంలో అభిమానులు పూల వర్షంతో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కృష్ణ అభిమానుల పంతగాని సురేష, డి.సుందరం, అభిమానుల పాల్గొన్నారు.

దివిసీమతో కృష్ణ అనుబంధాన్ని గుర్తు చేసుకున్న మండలి బుద్ధప్రసాద్

విశాలాంధ్ర-అవనిగడ్డ : సూపర్ స్టార్ కృష్ణ మరణం తెలుగు చలనచిత్ర పరిశ్రమకు తీరని లోటని కృష్ణ మరణం వార్త దిగ్భ్రాంతి కి గురిచేసిందని మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ అన్నారు. సాహసానికి ప్రతీకగా నిలిచి, తెలుగు సినిమా చరిత్రలో తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకున్న నటుడు కృష్ణ కు దివిసీమకు ఉన్న ఆనాటి అనుబంధాన్ని మండలి గుర్తు చేసుకున్నారు. మంగళవారం ఆయన కార్యాలయంలో పాత్రికేయులతో మాట్లాడుతూ, మా తండ్రి గారైన మాజీ మంత్రి మండలి వెంకట కృష్ణారావు తో కృష్ణ కు అత్యంత సన్నిహిత సంబంధాలు ఉండేవని చెప్పారు. 1975 లో ప్రథమ ప్రపంచ తెలుగు మహాసభలకు నిధులు సేకరించడంలో కృష్ణ ప్రముఖపాత్ర వహించారన్నారు. 1977 మే లో అవనిగడ్డలో జరిగిన రాష్ట్ర నటకోత్సవాలకు తన సతీమణి విజయనిర్మలతో కలిసి వచ్చి మా ఇంట్లో ఆతిధ్యం స్వీకరించారని మననం చేసుకున్నారు. 1977 నవంబర్ 19న దివిసీమ ఉప్పెన వచ్చినప్పుడు 10 వేల రూపాయలు విరాళం ప్రకటించడమే కాకుండా, లక్ష రూపాయలు విలువచేసే నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. ఒక సంవత్సరం పాటు తనకు వచ్చే ఆదాయంలో 10 శాతం తుఫాను బాధితులకు అందచేసిన దయార్థహృదయులు.అన్నారు. కృష్ణ చేత మంగళగిరి లో స్టూడియో నిర్మాణం చేయించాలని మా నాన్న గారు స్వయంగా వెళ్లి స్థలాన్ని ఎంపిక చేసారని, దురదృష్టవశాత్తు అది ఏ కారణం వల్లనో కార్యరూపం దాల్చలేదన్నారు. ఆ తరువాత హైదరాబాద్ లో పద్మాలయా స్టూడియో నిర్మించారు. సినిమా రంగంలోనే కాక, నిజ జీవితంలో కూడా "హీరో" అని నిరూపించుకున్న కృష్ణ మరణం తీరని లోటు.వారి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియచేసారు.

కృష్ణ తెలుగు తెరకు తీరని లోటు

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు: ప్రముఖ చలన చిత్ర నటుడు కృష్ణ మృతి తెలుగు తెరకు తీరని లోటని టి.డి. పి. నాయకులు పిన్నమనేని బాబ్జి మంగళవారం అన్నారు. నాలుగున్నర దశాబ్దాల పాటు వందలాది చిత్రాలలో నటించుటయేకాక పలుభారీ చత్రాలను సైతం నిర్మించి విజయం సాధించిన ఘనత సూపర్ స్టార్‌కే దక్కిందని ఆయన వ్యాఖ్యానించారు. అయిదు దశాబ్దాల క్రితమే పద్మాలయ స్టూడియోను నిర్మించిన ఘనత ఆయనకే దక్కిందని పిన్నమనేని అన్నారు. పలు పరభాషా చిత్రాలలో కూడా కృష్ణ నటించిన తెలుగు చిత్రాలను నిర్మించటం ముదావహ మనీ, తెలుగు లో తొలి సారిగా కౌబోయ్ చిత్రాలకు ఆద్యం పోసిన నటుడు కూడా కృష్ణే కావటం తన ప్రతిభకు గోటురాయని ఆయన అభివర్ణించారు.1984 లో జరిగిన లోక్ సభ ఎన్నికలలో ఏలూరు నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన కృష్ణతో తనకు గల అనుబంధాన్ని బాబ్జీ గుర్తు చేసుకున్నారు.

తోటలో కార్తీక వన భోజనాల సందడి

విశాలాంధ్ర-విజయవాడ (రూరల్): విజయవాడ రూరల్ మండలం నున్నలో మంగళవారం కూడా కార్తీక వన సమారాధనల సందడి కొనసాగింది. కౌండిన్య సేవా సమితి, ఈ జోన్ సెక్యూరిటీస్ సంయుక్తంగా నున్నలోని మామిడి తోటలో కార్తీక వన సమారాధనను ఏర్పాటు చేశాయి. ఈ సందర్భంగా కౌండిన్య సేవా సమితి అధ్యక్షుడు చలపాటి వెంకటేశ్వరరావు జన్మదినోత్సవాన్ని నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు. ఆయనతోపాటు మాజీ కార్పొరేటర్, ఆయన భార్య చలపాటి లలితాదేవిన ఘనంగా సత్కరించారు. అనంతరం కౌండిన్య సేవా సమితి సమావేశం నిర్వహించి, భవిష్యత్ కార్యాచరణను ఖరారు చేశారు. ఆ తర్వాత అంతా కలిసి మామిడి తోటలో ఆట పాటలతో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో విజయవాడ ఎగ్జిబిషన్ సొసైటీ ప్రతినిధి రామారావు, అమరావతి ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొనకళ్ల రెడ్డమ్మ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ఆట్యాపాట్యా పోటీల ప్రారంభం

విశాలాంధ్ర-విజయవాడ స్పోర్ట్స్ : ఆంధ్రప్రదేశ్ ఆట్యా పాట్యా అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి ఆట్యాపాట్యా ఆటల పోటీలను నగరంలోని రైల్వే స్టేడియంలో మంగళవారం ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను రైల్వే సోషల్‌వేల్ఫేర్ ఆఫీసర్ ఎస్.అర్జునరావు ముఖ్యఅతిధిగా హాజరై పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలలో రాణించి ఉన్నతస్థాయికి చేరుకుని రాష్ట్రానికి దేశానికి పేరుప్రఖ్యాతలు తీసుకురావాలన్నారు. మరో అతిథి భూథోటి శివరామ్ మాట్లాడుతూ క్రీడలతో క్రమశిక్షణ అలవరుచుకుని స్థిరపడాలని సూచించారు. 13 జిల్లాల నుంచి బాలబాలికల ఈ పోటీలలో పాల్గొంటున్నారని , నాకౌట్ పద్ధతిలో టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ ఆట్యా పాట్యా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రంభా దుర్గాప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ సెక్రటరీ కృష్ణారెడ్డి, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

17 నుంచి గొల్లపూడి అయ్యప్ప సన్నిధిలో మండల పూజ

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): తెలుగు రాష్ట్రాల్లో మొట్టమొదటి అయ్యప్ప ఆలయమైన గొల్లపూడి శ్రీ ృఅయ్యప్ప స్వామి దేవస్థానం సన్నిధిలో ఈ నెల 17వ తేదీ నుంచి కార్తీక మాసోత్సవాలను నిర్వహించనున్నట్లు ఆలయ పాలకవర్గ అ్యధ్యక్షులు గెల్లి మోహనరావు చెప్పారు. ఈ సందర్భంగా కాకరపర్తి భావనారాయణ కళాశాల ప్రాంగణంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గొల్లపూడి అయ్యప్పస్వామి సన్నిధిలో గడిచిన నాలుగున్నర దశాబ్ధాలుగా కేరళా సంప్రదాయ పద్ధతుల్లో స్వామి వారికి అత్యాద్భుతంగా వైధిక కైంకర్యాలను నిర్వహిస్తూ అంగరంగ వైభవంగా ఆయా ఉత్సవాలను నిర్వహిస్తున్నామన్నారు. 2025 నాటికి ఆలయాన్ని నిర్మాణం చేసి 50 సంవత్సరాలను పూర్తి చేసుకుంటుందన్నారు. అలాగే త్వరలో స్వామివారికి స్వర్ణకవచాన్ని ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. కార్తీకమాసం, మండలపూజోత్సవాల నేపధ్యంలో ఈ నెల 17వ తేదీ నుంచి పలు ప్రత్యేక ఉత్సవాలను నిర్వహిస్తున్నామన్నారు. ఈ నెల 17 నుంచి జనవరి 13వ తేదీ వరకూ మహాదీపార్చన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. అలాగే ఈ నెల 17 నుంచి డిసెంబర్ 27వ తేదీ వరకూ మండల పూజా మహెూత్సవాన్ని నిర్వహిస్తున్నామన్నారు. మండలపూజా మహెూత్సవంలో భాగంగా నిత్యం పలు ప్రత్యేక కార్యక్రమాలు ఉంటాయన్నారు. ముగింపు రోజున స్వామి వారికి లక్షార్చన, పుష్పాభిషేకం, నగరోత్సవం తదితర కార్యక్రమాలు ఉంటాయన్నారు. డిసెంబరు ఏడు నుంచి 17వ తేదీ వరకూ ధ్వజారోహణ మహెూత్సవాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించనున్నట్లు చెప్పారు. టీకే పరమేశ్వరన్ నంబూద్రి ఆధ్వర్యంలో ప్రత్యేక వైధిక కార్యక్రమాలుంటాయన్నారు. అదేవిధంగా అన్ని కార్యక్రమాలను అడ్డంకులు లేకుండా ప్రజలందరికీ మేలు జరగాలని, ప్రపంచంలో ఎటువంటి వ్యాధుల లేకుండా ప్రత్యేక యాగ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. ఈనెల 17 నుంచి జనవరి 14వతేదీ వరకు అయ్యప్ప, భవానీ దీక్షాదారులకు అన్నప్రసాద వితరణ ఉంటుందన్నారు. ఈ సమావేశంలో ఆలయ కమిటీ కార్యదర్శి గెల్లి రమేష్, అన్నదానం కమిటీ కార్యదర్శి తూనుకుంట్ల శ్రీనివాసు, కమిటీ సభ్యులు సుందరరావు, భారతి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు

విశాలాంధ్ర-విజయవాడ : నవజీవన్ బాల భవన్ ఆద్వర్యంలో బాలల హక్కుల వారోత్సవాలలో భాగంగా విజయవాడ వన్‌టౌన్‌లోని గాంధీజీ నగరపాలక ఉన్నత పాఠశాల లో విద్యార్థులకు 'డ్రగ్ ఫ్రీ సూపర్ హీరో' అనే అంశంపై చిత్రలేఖనం పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా నవజీవన్ బాల భవన్ ప్రోగ్రాం మేనేజర్ గోళ్ళమూడి శేఖర్ బాబు మాట్లాడుతూ అంతర్జాతీయ బాలల హక్కుల వారోత్సవాలలో భాగంగా ఉమ్మడి కృష్ణాజిల్లా లో 50 ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో నవంబర్ 14 నుండి 20 వరకు వివిధ రకములైన (ఉపన్యాసం, చిత్రలేఖనం, వ్యాసరచన, పాటలు, నాటిక ప్రదర్శన పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మత్తు పదార్థాలు తీసుకొని వారు సూపర్ హీరో అని, హీరో అంటే అందరికి ఆదర్శంగా నిలుస్తారని చెప్పారు. మత్తు పదార్థాలకు బానిసలైన వారు ఆరోగ్యాన్ని, కుటుంబాన్ని, సమాజాన్ని నాశనం చేస్తారని తెలిపారు. అందరూ డ్రగ్ ఫ్రీ సూపర్ హీరోస్ కావాలని పిలుపునిచ్చారు, ప్రపంచ బాలల హక్కుల దినోత్సవం ప్రతి సంవత్సరం నవంబరు 20న ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటారని తెలిపారు. బాలల హక్కుల గురించి ప్రజల్లో అవగాహన కలిగించి, బాలలు తమ భావాలను, సమాచారాన్ని పంచుకోవడాన్ని, పరస్పర అవగాహనను పెంచుకోవాలన్న ఉద్దేశ్యంతో ఈ దినోత్సవం నిర్వహించటం జరుగుతుందన్నారు. అని, ముఖ్యంగా బాలలకు జీవించే హక్కు, రక్షణ పొందే హక్కు, అభివృద్ధి చెందే హక్కు భాగస్వామ్యపు హక్కులు ఉన్నాయని, బాలల హక్కులని అందించవలసిన భాధ్యత మనందరిపై ఉందన్నారు. విజయవాడలోని గాంధీజీ నగరపాలక ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు డ్రగ్ ఫ్రీ సూపర్ హీరో అనే అంశంపై చిత్రలేఖనం పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో పాల్గొన్న విద్యార్థులను వారు అభినందించారు. ఈ పోటీలలో మొదటి, రెండవ, మూడోవ స్థాయిలలో గెలుపొందిన విద్యార్థులకు ఈ నెల 20 వ తారీఖున పెజ్జోనిపేటలోని నీతోడు మానసిక వికాస కేంద్రములో "బాలల హక్కుల దినోత్సవం" సందర్భంగా ప్రశంసాపత్రం బహుమతి ప్రధానోత్సవం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమములో నవజీవన్ బాల భవన్ జోనల్ కోఆర్డినేటర్స్ యండి వసంత కుమారి, ఎఫ్ మమత, గాంధీజీ నగరపాలక ఉన్నత పాఠశాల ప్రధానిఉపాధ్యాయులు పి నీరజా, డ్రాయింగ్ టీచర్ ఏ శేషగిరి వార్డ్ సచివాలయ మహిళా పోలీస్ మాణిక్యమ్మ, పాఠశాల ఉపాధ్యాయులు, వ విద్యార్థులు పాల్గొన్నారు.